తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
26 ఫిబ్రవరి 2025
పేజీలు : 08



# ఏడుపాయలకు శివరాత్రి శోభ



- నేటి నుంచి మూడు రోజులపాటు జాతర
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి
- జాతర నిర్వహణకు రూ.2 కోట్లు మంజూరు : ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్

రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన ఏడుపాయల జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంజీరా నది ఏడుపాయలుగా ప్రవహిస్తున్న వన దుర్గాభవాని దేవస్థానానికి మహాశివరాత్రి శోభ సంతరించుకుంది. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. బుధవారం నుంచి మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. బుధవారం అమ్మవారికి పట్టు వస్త్రాలు, గురువారం బండ్లు తిరుగుట, శుక్రవారం రథోత్సవంతో జాతర ముగియనుంది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలిరానున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

మెదక్ జిల్లా బ్యూరో/ పాపన్నపేట, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):



8లో..

### పోలీసు బందోబస్తు

జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముగ్గురు డీఎస్పీలు, 20మంది సీఐలు, 61మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 301మంది కానిస్టేబుళ్లు, 91మంది మహిళా కానిస్టేబుళ్లు, 252మంది హోంగార్డులు, 14మంది మహిళా హోంగార్డులు మొత్తం 883మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.







## రోడ్డు ప్రమాదాల కేసులను అన్నికోణాల్లో దర్యాప్తు చేపట్టాలి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలి
- నెలవారీ నేర సమీక్షలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు

8

## ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

- అర్హత ఉన్న వారిని జాబితాలో చేర్చాలి
- పరిశీలన పూర్తి అయ్యాక ఫైనల్ లిస్ట్ విడుదల
- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

8



# శ్రీశైలమల్లన్న ప్రతిరూపమే మక్తల్ శ్రీమల్లికార్జునస్వామి

### వైభవంగా ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు
### నేడు మహాశివరాత్రి వేడుకలు

**మక్తల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైల మల్లికార్జున స్వామి దేవాలయానికి మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి అవినాభావ సంబంధం ఉందని చరిత్ర ద్వారా తెలుస్తుంది. శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నుండి శ్రీశైలం వరకు సొరంగ మార్గం ఉన్నట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయని చెప్తున్నారు. ఎంతో పురాతనమైన ఈ ఆలయంలో శిలాశాసనాలను బట్టి పలు ఆసక్తికర అంశాలు తెలుస్తున్నాయి. 1984లో మక్తల్ పట్టణానికి వచ్చిన ప్రముఖ కవి పురావస్తు శాస్త్రవేత్త పరిశోధకుడు గడియారం రామకృష్ణ శర్మ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ను సందర్శించారు. ఆలయం వద్ద ఉన్న శిలాఫలకాన్ని ఆయన పరిశోధించడంతో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. మక్తల్ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శివలింగ ప్రతిష్టాపన జరిగిన తర్వాత శ్రీశైలంలో లింగ ప్రతిష్టాపన జరిగినట్లు శాసనంలో ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. శ్రీశైలంలో





మల్లన్న దర్శనం కోసం వెళ్లిన శివ భక్తులను మక్తల్ నుండి వచ్చామని అంటే ఇక్కడిదాకా ఎందుకు వచ్చారు అక్కడే అసలైన మల్లన్న ఉన్నాడని అంటున్నారు. అంతటి విశిష్టమైన ఈ ఆలయం వద్ద శివదీక్ష చేపట్టిన శివ స్వాములు కూడా శ్రీశైలం మల్లన్న దర్శనం తర్వాత తిరిగి వచ్చి ఇక్కడే తమ దీక్షను విరమిస్తుంటారు. కాగా కాకతీయుల కాలంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఆధారాలు ఉన్నాయి. 12వ శతాబ్దంలో రాణి రుద్రమదేవి ఈ ప్రాంతంలో పర్యటించి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సేదతీరినట్లు చెబుతుంటారు. అంతే కాకుండా హిందూ సామ్రాజ్య స్థాపన కోసం విశేషంగా పోరాడిన ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశ పర్యటనలో భాగంగా ఈ ఆలయాన సందర్శించినట్లు ఆనవాళ్ళు ఉన్నాయి. అందుకే రాణి రుద్రమదేవి చత్రపతి శివాజీ విగ్రహాలు ఈ ఆలయం వద్ద ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. ఇటీవల కాలంలో ఆ విగ్రహాలు బయటపడ్డాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఏడాది పొడవునా నిత్య పూజలతో పాటు సోమవారం, అమావాస్య రోజున విశేష పూజలు జరుగుతాయి. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వైభవంగా ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు. మక్తల్ పట్టణంలోని వినాయక నగర్ లో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు తిప్పయ్య స్వామి ఆధ్వర్యంలో ఉదయం




ఏకాదశి ప్రయుక్తం తెల్లవారుజామున 6 35 నిమిషాలకు శివధ్వజస్థాపన, శిఖరకలశపూజ అలంకారం మహా మంగళారతితో మహాశివరాత్రి ప్రారంభమయ్యాయి. 26 బుధవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా తెల్లవారుజామున 3:15 నిమిషాల నుండి 7:15 నిమిషాల వరకు శుభ ముహూర్తాన సామూహిక రుద్రాభిషేకం అభిషేకం తీర్థప్రసాదాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అదే రోజు రాత్రి జాగరణ కార్యక్రమాన్ని శ్రీ మల్లికార్జున భజన మండలి మక్తల్ వారిచే అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. 27 గురువారం మహాశివరాత్రి అమావాస్య సందర్భంగా ఉదయం 4:35 నిమిషాలకు స్వామివారికి పంచామృతాభిషేకం బిల్వార్చన, 6:15 నిమిషాలకు మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఉదయం 8:15 నిమిషాల నుండి 9:15 నిమిషాల వరకు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంకార్యక్రమం కనుల పండుగ నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు స్వామివారి పల్లకి సేవ ఊరేగింపుగా పట్టణ పురవీధుల గుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాశివరాత్రి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి కృపకు పాత్రులు కావాల్సిందిగా అర్చకులు కోరారు. మహాశివరాత్రి పర్వదినం కోసం ఆలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దడం తోపాటు భక్తులకు ఎలాంటి





ఇబ్బందులు కలగకుండా మంచినీరు విద్యుత్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం దివంగత బాల్చేడ్ భీమన్న జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపడతారని తెలిపారు. జ్యోతిర్లింగాల మహాదేవలయంగా వెలుగొందుతున్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం 1400 సంవత్సరాల ప్రాతనమైన దేవాలయం కావడంతో ఈ దేవాలయంలో నూతన రథోత్సవం ప్రారంభోత్సవం చేయాలన్న సంకల్పంతో వచ్చే సంవత్సరం నుండి శివరాత్రి పర్వదినం రోజున రతస్థుల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఇట్టి నూతన రథోత్సవం కార్యక్రమం కొరకు భక్త బృందం తమ శక్తి కొలది విరాళాలు అందించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అర్చకులు తెలియజేశారు.

## కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**మునిపల్లి ఫిబ్రవరి 25( జనంసాక్షి):**
మెదక్, నిజాంబాద్, కరీంనగర్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీటీసీ బి. పాండు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ , కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మునిపల్లి మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పాండు, సొసైటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ , నరేందర్ గౌడ్ , అశోక్ , ఏం సి డైరెక్టర్ అమరేష్ , నాయకులు బసవరాజు , మోహన్ , శేఖర్ , శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## కలిసికట్టుగా బిజెపిని బలోపేతం చేయాలి

**స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించాలి : బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** జిల్లాలో అందరం కలిసి కట్టుగా పని చేసి బిజెపిని బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు దక్కించుకోనీ పట్టు సాధించాలనీ బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అన్నారు.మంగళవారం జిల్లా బిజెపి నూతన అద్యక్షుడు అయిన సందర్భంగా ఆయ నను జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సత్య యాదవ్ మాట్లాడుతూ సభ్యత్వ బూత్ కమిటీల ఏర్పాటులో బిజెపి ఎంతో సమర్థవంతంగా నిర్వహించిందని పార్టీకి ముల స్తంభా లుగా బూత్ అధ్యక్షులు నడుచుకోవాలని అన్నారు.త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేస్తూ విజయం సాధించాలని పిలుపు నిచ్చా రు.నరేంద్రమోడీ పనితీరుని చూసి ప్రజలు బిజెపినీ ఆదరిస్తున్నారనిఅన్నారు.మనం ప్రజలకు చెరువఅయ్యి ప్రజల మన్నన పొందేందుకు మనమందరము కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,జిల్లా బిజెపి కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,మాజీ పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, అపిరెడ్డి పల్లి రాము,సి.హన్మంతు రావు,పి.శ్రీనివాస్ రెడ్డి,దత్తు,సంతోష్, బాబు ,గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..



## పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలి



**బిఎంఈఓ అనిల్ గౌడ్**

**మాగనూర్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలనీ మాగనూర్ మండల విద్యాధికారి అనీల్ గౌడ్ అన్నారు.మంగళవారంనాడు మండలంలోని ఓబులాపూర్ ప్రాథమిక పాఠశాలకు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తగిన సూచనలు చేసి ఉపాధ్యాయులతో అకాడమీక్‌కు సంబంధించి విషయాలు తెలుసుకున్నారు. దీంట్లో భాగంగా గదులు తక్కువగా ఉన్నాయని అంగన్వాడీ భవనము కూడా పాఠశాలకు సంబంధించిందే కాబట్టి ఈ అంగన్వాడీ భవనాన్ని పాఠశాలకు అప్పజెప్పమని గ్రామస్తులను కోరారు. దీనికి సంబంధించిన ఒకవినతి కలెక్టర్‌కు పంపడం జరిగిందనీ తెలిపారు. మారుమూల ప్రాంతాలలో విద్యాభివృద్ధి జరగాలంటే ఆ గ్రామస్తుల సహాయ సహకారాలు చాలా అవసరమని అన్నారు. తరువాత అకాడమిక్ ఇయర్ ప్రారంభంలోనే ఐదు తరగతులకు ఐదు గదులు ఉండాలని విద్యార్థులను ప్రవేటు పాఠశాలలకు పంపకూడదు అని కాంట్రిబ్యూషన్ చేసుకొని నిరుద్యోగులను విద్యావాలంటీర్లుగా ఆ గ్రామస్తులు నియమించుకొని బీద విద్యార్థులకు సరైన న్యాయం చేయాలని కోరారు .పాఠశాల కు సంబంధించిన విషయాలన్నీ కూడా కూలంకషంగా పరిశీలించడం జరిగింది.అన్నింటినీ ఆన్లైన్లో నమోదు చేయించారు. ఎఫ్ ఆర్ ఎస్, అపార్ పై శ్రద్ధ వహించి పూర్తిస్థాయిలో విద్యార్థుల యొక్క డాటాను ఆన్లైన్లో ఉంచాలని సూచించారు.అన్ని రకాలుగా ఈ విషయాన్ని హెడ్మాస్టర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వంశీకృష్ణ, అనిత సలహా రూపంలో చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీసర్పంచ్ నారాయణ, సిఆర్పిలు కృష్ణయ్య, ఎల్లా గౌడ్ పాల్గొన్నారు.

# కేతకి సంగమేశ్వర అలయంలో శివరాత్రి ఉత్సవాలు

**27న కేతకి సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం**

**సంగారెడ్డిప్రతినిధి, ఫిబ్రవరి 25(జనంసాక్షి):** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో మూడు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు నాగరాజుస్వామి, శివస్వామి తెలిపారు .25న మంగళవారం ఉదయం 8 గంటల నుండి ధ్వజారోహణం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, ప్రధాన కలశ స్థాపన, నవగ్రహ దిక్పాలక ఆరాధన, స్థాపిత దేవత హవనములు, పూర్ణాహుతి తీర్థప్రసాద వితరణ, 26న బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు సామూహిక అభిషేకాలు.సాయంకాలం 4 గంటలకు స్వామి వారి అలంకరణ, ఉపవాస దీక్ష విరమణ ,రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ ఏకాదశ రుద్రాభిషేకములు. 27న గురువారం ఉదయం 8:12 నిమిషములకు శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





కార్యక్రమానికి గ్రామస్తులు, పెద్దలు, భక్తులు సహకరించి ధన, వస్తు, సేవ రూపేనా అందించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## మార్చి 2వ తేదీన వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**వనపర్తి,ఫిబ్రవరి25(జనంసాక్షి):**నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. వచ్చే నెల మార్చి 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి పేర్కొన్నారు .ఈ క్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపుగా 1000 కోట్లకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు భూమి పూజలు చేయనున్నట్లు తెలిపారు.

## స్త్రీనిధి అవకతవకలపై ప్రజావాణిలో ఫిర్యాదు



మక్తల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి): మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామానికి చెందిన వివోఏ స్త్రీ నిధి డబ్బులను వాడుకున్నారని నారాయణపేట ప్రజావాణిలో రెండు మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తమ ప్రతినెలా కట్టిన డబ్బులు వాడుకొని వివోఏ రెండేళ్లుగా పట్టించుకోవడంలేదని, సీసీ నిర్లక్ష్యంపై పలుమార్లు అధికారులకు చెప్పిన ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక, మణెమ్మ, రాజ్యలక్ష్మి, చిట్టెమ్మ, ఆశాబి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**అచ్చంపేట ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐనోల్ లో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి తెలిపారు స్వయం పరిపాలనలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా లలిత్ కుమార్ డిఇఓగా లావణ్య డిప్యూటీ ఈవోగా పౌర్ణమి కలెక్టర్గా స్పందన డిప్యూటీ కలెక్టర్గా సంధ్య ఆర్జేడిగా నిహారిక ఎంఈఓ గా గోపి మరియు 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయుల వివరించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన తెలుగు విభాగంలో సాయికుమార్ హిందీలో ప్రియా ఆంగ్లంలో సాయి యాదవ్ గడిజెర్ల లోకేష్ జీవశాస్త్రంలో సుస్మిత సాంఘిక శాస్త్రంలో వివేక్ ఉత్తమ పిడిగా తరుణ్ సాయి లకు బహుమతులు ప్రధానం చేశారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ టి మల్లికార్జున్

**హుస్నాబాద్, ఫిబ్రవరి 25(జనంసాక్షి):** హుస్నాబాద్‌పట్టణం వార్డులలో మున్సిపల్ కమిషనర్ టి మల్లికార్జున్ పారిశుద్ధ్యపనులను పర్యవేక్షించారు.తడి పొడి చెత్తసేకరణ కేంద్రం,సేంద్రీయ ఎరువు కేంద్రం,డంపింగ్‌యార్డ్‌ను పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.



ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసే మున్సిపల్ వాహనానికి అందించాలని, స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కార్యక్రమంలో సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు, సిటిజన్ ఫీడ్బ్యాక్ లో హుస్నాబాద్ పట్టణానికి మెరుగైన ఫీడ్బ్యాక్ ఇచ్చి స్వచ్ఛతలో ముందు ఉంచాలని,స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చెప్పారు. కమిషనర్‌తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ బాలఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, జవాన్ ప్రభాకర్ ఉన్నారు.

## ధనరాజకీయాలను ఓడిద్దాం అశోక్‌కుమార్‌ను ఎమ్మెల్సీగా గెలిపిద్దాం

**టీపీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి**

**శివ్వంపేట ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** టీపీటీఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన అశోక్ కుమార్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు నమోదు చేయాలని టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన శివ్వంపేట లోని ఉపాధ్యాయ మాసపత్రిక మాజీ ఎడిటర్ శాస్త్రుల పురుషోత్తమ శర్మ నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు జేఏసీ చైర్మన్ గా వై.అశోక్‌కుమార్ వ్యవహరించారని ఆయన గుర్తుచేశారు. ఉపా ధ్యాయుల సమస్యల పట్ల పూర్తి అవగాహన, అంకిత భావంతో పనిచేసే గల వ్యక్తి అన్నారు. అశోక్ కుమార్ ను గెలిపిస్తే, తప్పకుండా సమస్యల పట్ల మండలి లో గళం విప్పుతాడని దయచేసి మొదటి ప్రాధాన్యత ఓటు వై. అశోక్ కుమార్ ఇవ్వాలని టీపీటీఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాలు గౌడ్ సైతం కోరారు.



## సోమేశ్వరుడికీ నాగభరణం

**గోముఖదార అందజేత**

**హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు**



**శివ్వంపేట ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో ఉన్న అతి పురాతన దేవాలయమైన విఘ్నేశ్వర పార్వతి సహిత సోమేశ్వర స్వామి దేవాలయం గత కొన్ని నెలలుగా దిన దినంగా అభివృద్ధి చెందుతూ పౌవర్ధమవుతుంది. ఇదే గ్రామానికి చెందిన దివంగత నాయకులు పెద్దగౌని అంజమ్మ లింగయ్య గౌడ్ దంపతుల పెద్ద కుమారుడు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది, శ్రీ గురుపీఠం వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు వారి సంపాదన కొంత భాగాన్ని ఈ దేవాలయం అభివృద్ధి కోసం వినియోగిస్తున్నారు. అందులో భాగంగానే గత పక్షం రోజుల క్రితం లలితా త్రిపుర సుందరి, అలాగే పార్వతి పరమేశ్వరుల, గణపతి దేవతామూర్తుల భారీ చిత్రపటాలను అందజేశారు. అందులో భాగంగానే మంగళవారం మాఘ బహుళ త్రయోదశినీ పురస్కరించుకొని దేవాదిదేవుడైన పరమేశ్వరుడికి పంచలోహ సహిత నాగభరణం అలాగే గోముఖ దారలను వారి సొంత ఖర్చులతో తయారు చేయించి దేవాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రుల రాజశేఖర శర్మ, భక్తులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**తల్లిదండ్రులు, గురువులకు గుర్తింపుతేవాలి : ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్**



**నంగునూరు ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** విద్యార్థులు సామాజిక అవగాహన కల్పించుకుని, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, తద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకొని తల్లిదండ్రులు, చదువు చెప్పిన గురువులకు గుర్తింపు తీసుకురావాలని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించారు. విద్యార్థులే అధికారులై బోధనను పర్యవేక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా పలారపు కృత్తిక, ప్రధానోపాధ్యాయురాలిగా బచ్చన్నపేట రక్షిత, జిల్లా ఉప విద్యాశాఖాధికారిగా గంగర బోయిన శివకుమార్, బెదురు శ్రీజ, బెదురు వర్షిత, అచ్చిన గ్రీష్మ, కడారి రఘువీరారెడ్డి, కొమురవెల్లి రాజు, మయోజు రమణ, జాప అరుణ్ కుమార్, గంగరబోయిన అభిలాష్, నరిగే కార్తీక్, మహమ్మద్ మల్కమ్మద్, బత్తుల వైష్ణవి, తిప్పారం సంకీర్తన, బండారి శరణ్య, దున్నపోతుల రాజేశ్వరి, డీఈవో సహాయకురాలిగా పిల్లి శైలజ, జిల్లా ఉప విద్యాధికారి సహాయకుడిగా జాప నందకుమార్, ఆఫీస్ సబార్డినేట్ లుగా గోవిందారం శివకృష్ణ, నరిగే సుబ్రాంత్ వ్యవహరించారు. విద్యార్థుల బోధన తీరును ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరుశు రాములు, భైరి సత్తయ్య, ధీకొండ గోవర్దన్, ఆదిరాల సాయినాథశర్మ, ముసలి రాజయ్య, తడకంటి రాజు విద్యార్థుల బోధన విధానాన్ని, తరగతుల పర్యవేక్షణను పరిశీలించి ఉత్తమ బోధకులను, ఉత్తమ పర్యవేక్షకులను ఎంపిక చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించడం ద్వారా పొందిన అనుభవంతో భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. తమను చదివించేందుకు తల్లిదండ్రులు పడుతున్న శ్రమను గుర్తించాలని చెప్పారు.

## అభయుడి ఆలయానికి లక్ష రూపాయల విరాళం

**ఊర్కొండ ఫిబ్రవరి 25( జనంసాక్షి):** మండలంలోని ఊర్కొండపేట గ్రామంలోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి వారి ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా చారకొండ మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగినేని నిర్మల రావు, త్రీక్షిత దంపతులు లక్ష రూపాయలు విరాళం కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డికి మంగళవారం అందజేశారు. అంతకుముందు ఆలయంలో స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగినేని నిర్మల్ రావు, కమలాకర్ రావు, వెంకటేశ్వర్‌రావు, సరిత, రేణుకలు పాల్గొన్నారు.



# మార్చి 28న నిర్మాణకూలీల చలో ఢిల్లీ ఏఐటియుసి

## కామ్రేడ్ సి, బాలరాజు ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 25(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణచారిభవన్ ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల జరిగింది. ఈ సమావేశానికి కామ్రేడ్ బాలరాజు తెలంగాణ రాష్ట్రప్రధానకార్యదర్శి పాల్గొన్నారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశం అనంతరం కామ్రేడ్, బాలరాజు ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, మార్చి 28 తేదీన చలో ఢిల్లీ భవన నిర్మాణ రంగ కార్మికులు 1996 బిఓసి డబ్ల్యూ చట్టాన్ని సంబంధిత కార్మికుల సంక్షేమ మండలిని సంరక్షించి మరింత బలోపేతంగా తీర్చిదిద్దేందుకు ఏఐటీయూసీతో సహా కేంద్ర కార్మిక సంఘాలు భాగస్వాములు చేయాలని ఏఐసిబిసిడబ్ల్యూ సమావేశం డిమాండ్ చేసింది, సుంకం మొత్తాన్ని ఒకశాతం నుండి రెండు శాతాన్ని పెంచాలని పేన్షన్ బకాయిలను చెల్లించాడానికి సుంకాల వసూళ్లను తప్పనిసరి కాలంలో వసూలు చేయాలని ఇతర లబ్ధిదారులకు మొత్తం నిర్మాణ కార్మికులందరికీ రూ,6000/లు పెన్షన్ వర్తింపచేయాలని నిర్మాణరంగా కార్మికులందరికీ ఈఎస్ఐ సదుపాయం అందుబాటులోకి తేవాలని బోర్డ్ ద్వారానే యజమాని ఉద్యోగి మొత్తాన్ని చెల్లించాలి, అన్ని రాష్ట్రాలలోని లబ్ధిదారులకు సంక్షేమ బోర్డు ప్రయోజనాలను అందరికీ వర్తింప చేయాలన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు వయోపరిమితి 50 ఏళ్లు నిండిన తర్వాత పింఛన్ సౌకర్యం కల్పించాలి, నిర్మాణరంగా కార్మికులకు కార్పొరేషన్ ద్వారా




సబ్సిడీలోన్ ఇచ్చి ఆదుకోవాలి,నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా నాయకులు డి శేఖర్, చిన్నపాగ శ్రీనివాసులు, శివయ్యశీను, మల్లేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లాలో ప్రభుత్వ స్థలాలు విగ్రహాల పేరిట కబ్జాలు

## భవిషత్ ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కరువు పట్టించుకోని సంబంధిత అధికారులు

**ఖిల్లాఘనపురం 25, ఫిబ్రవరి (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో కొందరు వాల్మీకి విగ్రహాన్ని నిర్మించేందుకు భునాది కోసం గుంతలు తీయడం జరిగింది.స్థానికంగా ప్రభుత్వ భూమి లేక వేరే ఏ ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం చేపట్టాలి అన్న ప్రభుత్వ స్థలాలు లేవు ఉన్న గుట్టల ప్రాంతం ఊరికి దూరంలో ఉన్నది కోందరు సొంత ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తూ అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పుకుని ప్రభుత్వ స్థలాలపై కన్ను వేసి విగ్రహాల పేరుపై కబ్జాలు చేస్తున్నారు స్థానికంగా విగ్రహాలు ఏర్పాటుకు స్థలాలు ఉన్న ప్రభుత్వ ప్రధాన కార్యాలయం ప్రహరి గోడకు అనుకుని ఉన్న రోడ్డు ప్రక్కన వివిధ కుల సంఘాల వారు గతా ప్రభుత్వంలో నాయకుల ఆధ్వర్యంలో విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది అదే పంతలో ఓ వర్గానికి



చెందిన వారు ప్రభుత్వ స్థలం లో విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వ స్థలంలో సోమవరం భూమి పూజ చేయడం జరిగింది ఇలా ప్రభుత్వ స్థలాలు విగ్రహాలు ఏర్పాటు చేస్తే భవిషత్తులో స్థలం దొరకడం కష్టంగా మారుతుంది. ఇట్టి విషయమై తాసిల్దారు సుగుణని వివరణ కొరగా ఆమె మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయము నుండి ప్రభుత్వం స్థలం ఎవ్వరికి కూడా కేటాయించలేదు అని స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు, ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానిక గ్రామస్థులు కోరుతున్నారు. విగ్రహాలు



ఏర్పాటు కు స్థలం స్థాభికంగా ఉన్న కొందరి నాయకులకు పట్టడం లేదు, స్థానికంగా ఉన్న ప్రభుత్వ దవాఖాన ప్రహరి గోడకు విగ్రహాలు పెట్టవచ్చు అలాగే ఘనపురం నుండి మామిడిమాడ వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం లో ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రహరి గోడకు విగ్రహాలు ఏర్పాటు చెయ్యవచ్చు కాని కొందరు రాజకీయ నాయకుల స్వార్థం వల్ల అధికారులను మండల నాయకులను తప్పు దోవ పట్టిస్తున్నారు,ఈ విషయమై సంబంధిత అధికారులు నాయకులు ప్రజా ప్రతినిధులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు .

# కర్ణాటక నుంచి నీటి విడుదలతో రైతుల కళ్ళల్లో ఆనందం

- ఎగువ రాష్ట్రం నుంచి నీటిని విడుదల చేయించిన అపర భగీరథుడు వాకిటి శ్రీహరి అంటూ కొనియాడుతున్న రైతులు
- భూత్పూర్, సంగంబండ రిజర్వాయర్లకు నీటి పంపిణీ

**మక్తల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** జూరాల ప్రాజెక్టు క్రింద ఉన్న రైతుల పంటపొలాలకు నీటి అవసరాల నిమిత్తం తెలంగాణ కు ఎగువన ఉన్న నారాయణపూర్ డ్యామ్ నుండి నీటిని విడుదల చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మంత్రులు శ్రీధర్ బాబు జూపల్లి లతో కలిసి విన్నవించడంతో స్పందించిన కర్ణాటక ప్రభుత్వం నారాయణపూర్ డ్యామ్ నుంచి దాదాపు నాలుగు టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేయగా నియోజవర్గంలోకి నీరు ప్రవేశించడంతో రైతన్నలు ఊపిరి పీల్చుకున్నారు. జూరాల ప్రాజెక్టులో భాగంగా కృష్ణమ్మ దాదాపుగా పసుపుల ప్రాంతం వద్ద ఎండిపోయే పరిస్థితికి రావడంతో కర్ణాటక నుంచి నీటి విడుదలతో మళ్లీ జలకళ సంతరించుకుంది. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు 250 క్యూసెక్కులను భూత్పూర్ రిజర్వాయర్ కు, 400 క్యూసెక్కుల నీటిని సంగంబండ రిజర్వాయర్ కు పంపింగ్ చేయడంలో భాగంగా చిన్న గోపులాపూర్ వద్ద మోటర్లను ప్రారంభించారు. యాసంగి సీజన్లో వరి పంట పొలాలు ఎండిపోకుండా రైతులను ఆదుకునేందుకు ఎమ్మెల్యే ఏకంగా కర్ణాటక ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో మాట్లాడి నీరు విడుదల చేయించడంతో రైతన్నలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు చెబుతున్నారు.



గతంలో సంగంబండ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయించేందుకు నానా ఇబ్బందులు పడే వాళ్ళమని, అయితే ఏకంగా కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నీటిని విడుదల చేయించిన అపర భగీరథుడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని కొనియాడుతున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ లు చంద్రకాంత్ గౌడ్, గడ్డం పల్లి హన్మంతు, కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయికోడ్ ఆనంద్, కట్ట సురేష్, కావలి శ్రీహరి ,కావలి తాయప్ప, శాలం ,వాకిటి శ్యామ్, గ్రామస్తులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ద్విచక్రాల వాహనదారులకు హెచ్చరిక



**మహమ్మదాబాద్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** ద్విచక్రాలపై ప్రయాణించే ప్రయాణికులు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయం నుండి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని మంగళవారం వివిధ గ్రామ ప్రజలకు పోలీస్ సిబ్బంది తెలియజేశారు .తాగి వాహనాలు నడిపితే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తాం మైనర్ బాలులకు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనం సీజ్ చేస్తాం ముగ్గురు వాహనంపై ప్రయాణించిన పోలీసులకు వివిధ రూపంలో వచ్చే వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి అనుమానంగా ఉన్న వ్యక్తుల గల కనిపిస్తే వెంబడే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలినఅని గ్రామ ప్రజలను కోరారు కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి బి రామకృష్ణ ఎం గోపాల్ రెడ్డి కోట్ల రాములు ఈ అంజలయ్య శీలం హన్మంతు జి నరసింహారెడ్డి ఎస్ హన్మయ్య గ్రామ పెద్దలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహా కుంభమేళకు చుంచనకోట యువత





**చేర్యాల, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల చుంచనకోట గ్రామ యువకులు మంగళవారం మహా కుంభమేళకు తరలివెళ్లి పుణ్యస్నానాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కుంభ వేళ యాత్రలో భాగంగా గంగా నదిలో పుణ్యాస్థానాలు చేసి అనంతరం గ్రామ యువత ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య రామ మందిరాన్ని సందర్శించి మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామానికి చెందిన గొర్రె భరత్ కుమార్, ఎర్ర ప్రవీణ్ కుమార్, ధర్మేందర్, యువకులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ,పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (163) బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు**
**జిల్లాలో పది వార్షిక పరీక్షలకు (68) సెంటర్లలో మొత్తం (10387) మంది విద్యార్థులు**



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** జిల్లాలో ఇంటర్మీడియట్ పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, ఆర్టీసీ డిఎం సురేఖ, ఇంటర్మీడియట్ అధికారి మాధవి ఇతర జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ.. మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (68) సెంటర్లలో మొత్తం (10387) మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున, సిట్టింగ్ స్క్వాడ్ లు, చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. మూడు రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలు 30 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు 14224 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



**సదాశివపేట ఫిబ్రవరి 25(జనంసాక్షి):** అనుమాన స్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన సదాశివపేట పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సదాశివపేట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన శివన్న గారి ఈశ్వరప్ప వయసు (78) ప్రస్తుతం తాను సదాశివపేట పట్టణంలో నివాసం ఉంటున్నరు గురు నగర్ కాలనీ తన ఇంటిలో మృతి చెందగా మృతుదేహం కొంతవరకు కుళ్ళి పోయి ఉన్నట్టు పోలీసులు తెలిపారు., మృతుడి కూతురు ఇస్లాంపూర్ విజయలక్ష్మి ,భర్త సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం తన తండ్రి గురు నగర్ కాలనీలోని వారి సొంత ఇంటిలో ఒంటరిగా ఉంటూ త్రాగిన మైకంలో లేక ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో తలకు గాయమై మరణించి ఉండవచ్చునని ఎవరు చూడకపోగా పక్కన ఇంటివారు దుర్వాసన రాగా ఫోన్ ద్వారా తనకు తెలుపడం తో వచ్చి చూడగా తన తండ్రి చనిపోయి ఉన్నాడని తెలిపింది. మృతుడి కూతురు విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మహేష్ గౌడ్ తెలిపారు.

## మహాశివరాత్రి ఉపవాస దీక్షలకు సర్వం సిద్ధం



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** మెదక్ జిల్లాలోని కొల్చారం మండల కేంద్రంలోని వీర భద్ర స్వామి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం మహాశివరాత్రి పండుగను మాఘబహుళ త్రయోదశి తదనంతరం చతుర్దశి బుధవారం మహా శివరాత్రి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఆలయ కమిటీ సన్నద్ధమైందని ఆలయ కమిటీసభ్యులు రాగలఆనంద్ తెలిపారు . మహా శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని ప్రాతః కాల నిత్య పూజ నిర్వహించి భక్తులకు సామూహిక అభిషేకాలు నిర్వహించబడును. కావున భక్తులు, కమిటీ సభ్యులు కుటుంబ సమేతంగా వచ్చి అభిషేకాలు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సాయంకాలం ఉపవాస దీక్ష విరమణకు పండ్లు ఆలయ కమిటీ ద్వార వితరణ చేయబడును. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భద్ర కాళి సమేత వీర భద్ర స్వామి అనుగ్రహం పొందాలని అర్చకులు జంగం సంగమేశ్వర్ , మహేష్ తెలిపారు.

# హామీల అమలుకు సీఎం తీవ్రంగా కృషి

**ఎమ్మెల్సీగా ఉట్కూరి నరేందర్‌రెడ్డి గెలుపు ఖాయం**

**ఏఐసీసీ కార్యదర్శి విశ్వానాథన్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25(జనంసాక్షి):** ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు... సీఎం రేవంత్ రెడ్డి చరిష్మాతో ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఖాయమని ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తాటీ జంక్షన్ వద్ద మంగళవారం జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజీ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మండల అధ్యక్షుడు నగులగారి మల్లేశం గౌడ్ లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విశ్వానాథన్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు 56 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ బిజెపికి అమ్ముడుపోయిందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి విద్యావంతుడు, సౌమ్యుడు, సేవాగుణం కలిగిన వాడన్నారు. కరీంనగర్ జిల్లాల్లో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలు ఏర్పాటు చేసి ఎంతోమందికి విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించాడన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మహేశ్వర్ రెడ్డి, శేఖర్, ఘజిని వెంకట్ గౌడ్, మన్నె శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ మనుగడకు మనుషులను వేరుచేయొద్దు

- మత కల్లోలానికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదు
- గంగా జెమునా తహజీబ్ సిద్దిపేట ప్రత్యేకత
- రాజ్యాంగం ప్రకారం వ్యాపారం ఎవరైనా చేసుకోవచ్చు
- 20 వ వార్డు కౌన్సిలర్ రియాజుద్దీన్



**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి):** కుల మతాలకు అతీతంగా కలిసి ఉండే సిద్దిపేటలో కొంతమంది తమ రాజకీయ మనుగడకు మనుషులమధ్య విద్వేషాలకు ప్రయత్నం చేస్తున్నారని సిద్దిపేట 20 వ వార్డు కౌన్సిలర్ రియాజుద్దీన్ మండిపడ్డారు. మంగళవారం అయన మాట్లాడుతూమతాలకు అతీతంగా అన్నదాములలాగ కలిసుండే సిద్దిపేటలో ప్రశాంత వాతవరనాన్ని విద్వసం చేసే విధంగ చర్యలకు పాల్పడటం తగదని, అలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హలాల్ అంటే ఊంచడం అని అది కూడా కోర్టు చెప్పిందని సోషల్ మీడియా వేదికగా పోస్టను కొంతమంది వైరల్ చేస్తున్నారు.పిల్లలు పుట్టకుండా రాసాయానాలు కలపడం, కాన్సర్ వచ్చేలా ఎదో చేస్తున్నారని ఇలాంటి అర్థం , పర్థం లేని ఊహజనిత వార్తలను పోస్ట్ చేయడం సిగ్గు చేటన్నారు. ముఖ్యంగా నిరుపేద ముస్లిం సోదరులు కుటుంబ పోషణనిమిత్తం ఎన్నో సంవత్సరులుగా పండ్లు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని. ఇలాంటి నిరుపేదల కడుపుకొట్టే విదంగా మాట్లాడడం సరికాదాన్నారు.జీవనోపాది కోరకు ఏదైన వ్యాపారం చేసుకునే స్వేచ్ఛ ఉంటుందనీ, పెదప్రజల జోలికి వచ్చి వ్యాపారం దెబ్బతీస్తే ఆప్రభావం కుటుంబంపై పడుతుందన్నారు. మతకల్లోలం సృష్టించే విదంగా దుశ్చర్యలకి పాలపడవద్దనీ, ప్రశాంత వాతావరణాన్ని దెబ్బ తీసే విధంగా చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. పునరావృతం అయితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.సమావేశంలో గ్యాదరి మధు, మజ్దహార్ మాలిక్,ఖాజా పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలి

**ఐసిడిఎస్ డిడబ్ల్యూఓ హైమావతి**

**నర్సాపూర్ ఫిబ్రవరి 25(జనంసాక్షి):** అంగన్వాడి టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలనిడిడబ్ల్యూఓహైమావతి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.



# రిలే నిరాహార దీక్షకు విశ్వబ్రాహ్మణ సంఘం

**నర్సాపూర్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మనుమయ సంఘం నర్సాపూర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ హటావో నర్సాపూర్ బచావో రిలే నిరాహార దీక్షకు మంగళవారం మద్దతు తెలిపిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి కృపాచారి నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు వడ్ల నరేందర్ చారి సీనియర్ సభ్యులు అంజయ్య చారి శ్రీరాముల చారి సదానంద్ చారి మురళీధర్ చారి వెంకటేష్ చారి మహేష్ చారి అనిల్ చారి వీరేశం చారి ప్రవీణ్ చారి అంజనేయులు చారి బ్రహ్మం చారి లింగం చారి తదితరులు పాల్గొన్నారు




# పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డిని గెలిపించండి



**శివ్వంపేట ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా పిలుపునిచ్చారు. మెదక్, కరీంనగర్ని, జామాబాద్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికీ మద్దతుగా, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ల సూచన మేరకు మండల కేంద్రమైన శివ్వంపేట లో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా స్థానిక పార్టీ నాయకులతో కలిసి నరేందర్ రెడ్డి కి ఓట్లు నమోదు చేయాల్సిందిగా పట్టబద్రుల ఇళ్లకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలిసి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కేవలం 13 నెలల్లోని 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన సంగతి గుర్తుచేస్తూ, మరిన్ని ఉద్యోగాల కల్పన కొరకు అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీనాయకులు వారాలగణేష్, బిజిలిపురం సత్తయ్య, గౌరీ శంకర్, కములయ్యగారి వెంకటేష్, ప్రభులింగం, దేవునబోయిన కృష్ణ, మెతుకు మల్లేష్, కమ్మరి ఆచారి, వర్రె మల్లేష్ యాదవ్, షేక్అలీ, బిస్కుందు నగేష్, వజ్జ నగేష్, ఇసారపు రాజు, శ్రీనివాస్ గౌడ్, లస్కరి ఆంజనేయులు, బిస్కుంద్ సంతోష్ కుమార్, మహమ్మద్ షబ్బీర్, జెల్ల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన,ఓడిన నష్టంలేదనే సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల అంతర్యాన్ని అర్థం చేసుకోవాలి

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



**హుస్నాబాద్, ఫిబ్రవరి 25(జనంసాక్షి):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినా ఓడిన ప్రభుత్వానికి వచ్చే నష్టంమేమి లేదనే భావనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి పట్టభద్రులు , టీచర్స్ తగిన గుణపాఠం చెప్పాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ ముఖ్య నేతలు, పోలింగ్ బూత్ బాధ్యులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ పట్టభద్రులు , టీచర్స్ అంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లెక్క లేనట్లు ఉందని , అందుకే నిన్నటి సభలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన ఓడిన ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదనే ఉన్నారన్నారు. పట్టభద్రుల,టీచర్స్ పట్ల గౌరవం లేదని, సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏ ఒక్కరూ విశ్వసించడం లేదన్నారు.పట్టభద్రులు,టీచర్స్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపట్ల విముఖతతో ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు , టీచర్స్ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.పట్టభద్రులు, టీచర్స్ ఈ ఎన్నికల్లో బిజెపి వైపు ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదన్నారు.ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలు భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గురల లక్ష్మారెడ్డి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి వీరమళ్ళ రవీందర్ రెడీ, హుస్నాబాద్ నియోజకవర్గ వివిధ మండలల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, భూక్యా సంపత్ నాయక్, రామంచ మహేందర్ రెడ్డి, జాలిగాం రమేష్,శ్రీరాంమోజు శ్రీనివాస్,మంతుర్తి శ్రీకాంత్ యాదవ్, దంచనల శ్రీనివాస్, పోలోజు సంతోష్, పలువురు బిజెపి సీనియర్ నాయకులు పృథ్వి రాజు, పిల్లి నర్సయ్య, పొనం శ్రీనివాస్, మోహన్ నాయక్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తి విద్యతోనే సాధ్యం




**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి మాధవి**

**నర్సాపూర్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** ఈ ప్రపంచాన్ని అత్యంత శక్తివంతమైన సాధనం విద్య. విద్యాఅవకాశాలను విస్తృతం చేయడం జీవితాలను మార్చడం వల్ల మలబార్ గ్రూప్ యొక్క బలమైన నమ్మకానికి ప్రత్యక్ష నిదర్శనం స్కాలర్ షిప్ ప్రోగ్రాం సమాజంలో యువతలకు ఉన్న అడ్డంకులను తొలగించడానికి కట్టుబడి ఉన్న మలబార్ గోల్డ్ ట్రస్ట్ తద్వారా తమ విద్యా అవకాశాలను మెరుగుపరుచుకునే తమ ఆకాంక్షలను నెరవేర్చుకుంటూ సమాజానికి ఉపయోగపడతారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి మాధవి అన్నారు మంగళవారం నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలికల విద్యకు మద్దతుగా స్కాలర్ షిప్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇంటర్మీడియట్ జిల్లా అధికారి మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికల కోసం విద్యా స్కాలర్ షిప్ అందచేసేందుకు ముందుకొచ్చిన మలబార్ గోల్డ్ ట్రస్ట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఇలాంటి పేద విద్యార్థుల కోసం ఆలోచించి ముందుకొచ్చిన మలబార్ గోల్డ్ యజమాన్యానికి మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేష చారి అధ్యాపకు బృందం ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేష చారి ప్రణీత్ మలబార్ గోల్డ్ మేనేజర్ శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బరిలో నిలిచిన వూట్కూరి నరేందర్ రెడ్డిని, భారీ మెజార్టీతో గెలిపించాలి**

**ఏఐసీసీ సెక్రటరీ ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇన్చార్జి పీసీ విష్ణునాథన్**



**కౌడిపల్లి ఫిబ్రవరి 25, (జనంసాక్షి):** మెదక్ జిల్లా కౌడిపల్లి నర్సాపూర్‌లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆల్ ఇండియా కాంగ్రెస్‌కమిటీ స్టేట్‌సెక్రటరీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ పీసీ విష్ణునాథన్, పాల్గొని ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా మెదక్ జిల్లా - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ - నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి, మొదటి ప్రాధాన్యత ఇచ్చి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. పోలింగ్ తేదీ 27-02-25 రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగే ఎన్నికలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు వినియోగించుకొని సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు, మైనంపల్లి హనుమంతరావు, కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కౌడిపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

- స్వపరిపాలనతో విద్యపై శ్రద్ధ పెరిగే అవకాశం
- ఆకునూర్ పాఠశాల హెచ్ఎం మేడిచెల్మి అయోధ్య


**చేర్యాల, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని ఆకునూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, విద్యా శాఖ అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఈ ఒక్క రోజు విద్యార్థులు కనపర్చిన తీరు ఉపాధ్యాయులను, తల్లితండ్రులను, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా డీఈఓ గా వ్యవహరించిన అందె అశ్వంత్ పాఠశాలను సందర్శించి రిజిస్ట్రార్ రికార్డులను పరిశీలించిన అనంతరం తరగతి గదులల్లో కి వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల పాత్ర వహించిన విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడిచెల్మి అయోధ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ద్వారా విద్యతోపాటు, సమాజంలో ఏవిధంగా ఉండాలన్న విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థిని, విద్యార్థులు స్వయంగా తెలుసుకొని వారీ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి, పట్టుదలతో ముందుకు సాగాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పాత్ర పోషించిన విద్యార్థులు మాట్లాడుతూ మేము ఒకరోజు తరగతులు చెప్పడానికి చాలా కష్టపడ్డామని మరి రోజు ఎంతో కష్టపడి మాకు మా ఉపాధ్యాయులు బోధిస్తున్నారని విషయాన్ని అనుభవంగా తెలుసుకున్నామని తెలియజేశారు. ఈ స్వయంపరిపాలన దినోత్సవం సందర్భంగా మేము ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ఉండటం వల్ల ఉపాధ్యాయు వృత్తి ఎంతో ఉన్నతమైనదని, అనుభవ పూర్వకంగా మేము



తెలుసుకున్నామని నేడు పాల్గొన్న ఉపాధ్యాయ విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓగా అందే అశ్వంత్, ఎంఈఓగా గాంతుల శ్రీజ, హెచ్ఎంగా సూర వైష్ణవి, డీఈఓకు అసిస్టెంట్‌గా ఇరుమల్ల రిషివర్ధన్, షేక్ షాజహాన్, ఎంఈఓ కు అసిస్టెంట్ గా కదారి శృతి, పీఈటీలుగా తుంగ సాయిచరణ్, తిమ్మాపురం ప్రణయ్, ఉపాధ్యాయులుగా సూర మైథిలి, హుస్సేన్ బీ, జక్కు సహస్ర, అమరగొండ మోహన్, ఆరే స్నేహ, షేక్ ఇమ్రాన్, కదుదూరి స్పందన, అమరగొండ రితీష్, షేక్ మజ్మా, బందనకంటి వరుణ్, శనిగరం కార్తిక్, బక్కోని సాత్విక్, అటెండర్లుగా షేక్ రషీద్, షేక్ రిషాద్ లు వ్యవహరించారు. అనంతరం వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్పర్సన్ తోళ్ల రాజేశ్వరి, గౌరవ సభ్యులు అందె అశోక్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, రాధాబాయి, సమ్మయ్య, ప్రేమ్ కుమార్, నరేష్, రాజయ్య, సరోజినీ దేవి, భవాని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులైన సూర రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉమాసంగమేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం

**మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం**



**శివ్వంపేట ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం పెద్ద గొట్టి ముక్ల గ్రామ శివారులో స్వయంభూ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం 7 గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారుజాము వరకు ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కార్య నిర్వాహకులు గోలిపల్లి కవిత హనుమంత్ రెడ్డి దంపతులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూజాది కంక్యార్యాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బుధవారం 7 గంటలకు ప్రముఖ వేద పండితులు శాస్త్ర అయోధ్య రామ శర్మ పర్యవేక్షణలో పలువురి అర్చకులు మహాదేవుడికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరుగుతుందని తెలియజేశారు. సాయంత్రం 4 గంటలకు వైభవోపేతంగా శివపార్వతుల కళ్యాణం, ఆ తర్వాత రాత్రికి లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకం జరపతలపెట్టినట్లు ఆలయ నిర్వహకులు కవిత హనుమంత్ రెడ్డి దంపతులు తెలిపారు. కాబట్టి గ్రామస్తులు, భక్తులు ఈ పూజాది కత్రువులకు హాజరై మహాదేవుని కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి చండీకా ప్రసాద్ శర్మ ఉన్నారు.

# జర్నలిస్టులపై దాడులు సహించం

**జర్నలిజం విలువలు కాపాడాలి**

**టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్**



**వనపర్తి,ఫిబ్రవరి25(జనంసాక్షి):** నిఖార్సయిన వార్తలు రాసి జర్నలిజం విలువలు కాపాడా లని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్య దర్శి గుండ్రాతి మధుగౌడ్ పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలపట్ల నిబద్ధతతో పనిచేసే ఏకైక అతిపెద్ద యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు) మాత్రమేనని,జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ప్రభుత్వందృష్టికి తీసుకొని వెళ్లి యూనియన్ పరంగా ఆదుకుంటామని అన్నారు.కొత్తకోట మండల కేంద్రంలోని క్యూఆర్ ఫంక్షన్ హాల్లో యూనియన్ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు.జర్నలిస్ట్ సమాజానికి ఎలాంటి సమస్య ఉన్న వెంటనే స్పందించి గతంలో సహాయం చేసిన విషయాలను వివరిస్తూ,ఉమ్మడి మహెబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు చనిపోయిన జర్నలిస్ట్ కుటుంబాలకు యూనియన్ పరంగా ఆదుకొని వారి కుటుంబానికి పెన్షన్ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. ఇటీవల చనిపోయిన మరో నల్గురు జర్నలిస్ట్ కుటుంబాలకు వీలైనంత తొందర్లో ఆదు కొంటామని, వారికి ప్రభుత్వ పరంగా రావాల్సిన ఆర్థిక సహాయాన్ని ఇప్పించి,వారి పిల్లలకు ఉచిత విద్యతో పాటు ప్రెస్ అకాడమి నుండి ప్రతి నెల వచ్చే పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జేయు)వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సందరాముడు,మహేష్, తదితరులులిపాల్గొన్నారు.

# మల్లన్న అనుగ్రహంతో అంత సుభిక్షంగా ఉండాలి

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**

**శివ్వంపేట ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** మల్లన్న స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాంబండ గ్రామంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర ఉత్సవాలు, మంగళవారం జరిగిన ఎల్లమ్మ తల్లి కళ్యాణానికి ఆయన కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, శ్రేణులతో కలిసి హాజరై దేవాలయంలో స్వామివారి దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి, ఎల్లమ్మ తల్లి కృపా కటాక్షాలతో ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మ, స్వామి వారిని వేడుకోవడం జరిగిందన్నారు. పూజల తర్వాత రాజిరెడ్డి తోపాటు ముఖ్య నాయకులకు, ప్రజా ప్రజలకు ఆలయ కార్యనిర్వాకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివంపేట పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి,



నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, శివంపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, నర్సింలు గౌడ్, మాజీ సర్పంచ్ శివులు, ముఖ్య నాయకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖిల్లాలో ఘనంగా సమూహిక హనుమన్ చలిసా పారాయణం



**ఖిల్లా ఘనపురం, 25,ఫిబ్రవరి (జనం సాక్షి):** ఖిల్లాఘనపురం మండల కేంద్రం లోని స్థానిక బజారు హనుమాన్ దేవా యంలో 23వా వారం హనుమాన్ చాలీ సాపారాయణం విశ్వహిందూ పరిషత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సమూహిక పారాయణంలో స్థానికిలు యువకులు గ్రామస్థులు పాల్గొని విజయవంతం చేశారు అనంతరం బెస్త ఆంజనేయులు మాట్లాడుతూ హిందూబంధావులు అందరు హిందూధర్మాలు పాటిస్తూ దేవుళ్ళా నమస్మరణాలు కంఠష్టం ద్వారా దైవానుభూతి చెందుతారని అన్నారు.కార్యక్రమం లోఆంజనే యులు,గోపాల్‌బెస్త,సిరిసాలశ్రీనివాసులు,బెస్తఆంజనేయులు, పోల్చేటి శ్రీనివాసు లు,తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**మక్తల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి వ్యక్తి మృతి చెందాడు. గ్రామానికి చెందిన బొజ్జి లింగన్న మంగళవారం ఉదయం చేపల వేటకు గ్రామ సమీపంలోని బాపనోని చెరువుకు చేపల వేటకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో ఫిట్స్ రావడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కర్రోళ్ళ స్వప్నభాస్కర్



**గోపాల్‌పేట్‌ఫిబ్రవరి25(జనంసాక్షి):** గోపాల్‌పేట్ మండల కేంద్రంలోని కమాన్‌గడ్డ కాలనీకి చెందిన గడియల కృష్ణ భర్త చంద్రకల (46) అనారోగ్యం కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుండ్రాత్రి రాజేష్ గౌడ్, కర్రోళ్ళ స్వప్న భాస్కర్ కి తెలుపగా, తక్షణమే స్పందించి బాధితుడి కూతురు కు రు.5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, గాజుల కోదండం, కటికే బుడ్డు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ దేవరకు నెల పూజలు



**మల్దకల్ ఫిబ్రవరి25(జనంసాక్షి):** మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో ఈ నెల 4 5 తేదీల్లో పెద్దమ్మ దేవర ఘనంగా నిర్వహించారు. మంగళవారము గ్రామంలోని నెలపూజలు చేశారు. బొడ్రాయి దగ్గర గ్రామస్తులు గ్రామ పెద్దలు పూజలు చేశారు. గ్రామ దేవతలకుగుళ్ళ దగ్గర పూజలుచేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు చదువుపై పట్టు సాధించాలి



**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో జరిగిన ప్రతిభ ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డిసిఇబి సెక్రటరీ ప్రతాపరెడ్డి, ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు అన్ని మౌలిక విద్యాసామర్థ్యాలు సాధించాలని తెలిపారు.జిల్లా విద్యా సమన్వయ అధికారి ఎస్తేర్ రాణి మాట్లాడుతూ ఉపాధ్యాయుల అంతిమ లక్ష్యం విద్యార్థులలో మౌలిక సామర్థ్యాలు సాధననే అని తెలిపారు.సిహెచ్ఐఏడి ప్రొటెక్షన్ టీం మెంబెర్ నరసింహ ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు బాలహక్కుల గురించి తెలియజేశారు.విద్యాసామర్థ్యాలు, చిత్రలేఖనము,నాటిక అభినయము,టాలెంట్ టెస్ట్ అనే అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండలవిద్యాధికారులుశ్రీనివాస్‌గౌడ్,నల్లారెడ్డి,వెంకటేశ్వరరావు,రవీంద్రబాబు,మహేష్ బహుమతుల ప్రధానం చేశారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

**వనపర్తి,ఫిబ్రవరి25(జనంసాక్షి):** వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ దేవాలయంలో మంగళవారం జరిగిన శివస్వాముల ఇరుముడి కార్యక్రమం లో మాజీ వ్యవసాయశాఖామంత్రి సింగిరెడ్డినిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. శివరాత్రి సందర్భంగా శ్రీశైల మల్లికార్జునస్వామి దర్శనం కోసం శివస్వాములు ఇరుముడులతో బయలుదేరుతున్న నేపథ్యంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి వీడ్కోలు పలికారు.గురుస్వామి ధర్మయ్య యాదవ్,అంజి గురుస్వామి,తోట శ్రీను,బెంగాలీ రఘు స్వాములు సాదరంగా ఆహ్వానించి నిరంజన్ రెడ్డిని సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దీక్ష చేసిన స్వాములు సురక్షితంగా స్వామి దర్శనం చేసుకోవాలని కోరారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## పేదలపాలిట ఆపద్బాంధవుడు మాజీ సర్పంచ్ అనిల్‌రెడ్డి

**ఉర్కొండ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):**మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన మరికంటి నరసమ్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది,ఈ విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్‌రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం 5000/- రూపాయ లు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గెలవల్లయ్య, తారకేష్, జంగయ్య, నాగేందర్, జంగయ్య, రాములు, కాసిం, వెంకటయ్య, బలరాం, తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బా పాఠశాలను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి

**మల్దకల్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంని మండల ప్రత్యేకాధికారి సంగీత లక్ష్మి సందర్శించారు.మంగళవారం ఆమెమెనూ, కిచెన్‌షెడ్ ఆహార పదార్థాల నాణ్యత పరిశీలించి తరువాత పదవతరగతి విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థులు సబ్జెక్టు విషయములో ఇబ్బంది పడుతున్నారో అడిగి తెలుసుకొని ఉన్నటువంటి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమయాన్ని వృథా చేయరాదని వారికి సూచించారు. మండల విద్యాధికారి సురేష్ సందర్శించడం జరిగింది.



## శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆలయంలో ఉచిత వైద్యశిబిరం

**ఆర్ఎంపి వైద్యుడు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు**

**చారకొండ, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** మహాశివ రాత్రి పురస్కరించుకొని శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో చార కొండ మండల కేంద్రా నికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి మల్లప్ప జ్ఞాపకార్థం ప్రతి ఏటా ఆలయంలో భక్తులకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.




## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మాగనూర్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** మాగనూర్ మండలం బైరంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఉత్తమ భోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల హెడ్ మాస్టర్‌గా ఇచిత, ఉపాధ్యాయులుగా మంజుల, నందిని, మహేశ్వరి, అమూల్య, మీనాక్షిలు వ్యవహరించి ఆకట్టుకున్నారు.మధ్యాహ్నం విద్యార్థులు ఆట పాటలతో ఆనందంగా గడిపారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వినోద్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీను నాయక్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మేఘన , విద్యార్థులు పాల్గొన్నారు.

## వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో భాస్కర్




మానవపాడు, ఫిబ్రవరి 25 (జనంసాక్షి): జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని.. ఎస్సీ బాలుర వసతి గృహాన్ని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో భాస్కర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు ఏర్పాటు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి పరిసరాలను పరిశీలించారు. నాణ్యమైన మెనూ అందించాలని వార్డెన్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్‌వార్డెన్ పుష్పావతి, సిబ్బంది రామ కృష్ణ, పాల్గొన్నారు.

## వరిచేలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):**మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామాల్లో ఏరువాక కేంద్రం -సంగుపేట్, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో మంగళవారం వరి పంటపొలాలను పరిశీలించారు. ప్రధానంగా ఈ యాసంగిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు మరియు సాగులో పాటించవలసిన మెలకువల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త ( కో-ఆర్డినేటర్) శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ వరి పొలములో అక్కడక్కడ సల్ఫైడ్ దుష్ప్రభావ లక్షణాలు గమనించారు. ఈ లక్షణాలు గమనించనట్లయితే పొలములో అడుగు పెట్టినపుడు బుడగల రూపంలో నీరు మారి, మొక్కను వేర్లతో బయటకి తీసినప్పుడు కుళ్ళిన కోడి గుడ్ల వాసన వచ్చును, ఈ లక్షణాలకు ముఖ్య కారణం కాంప్లెక్సు ఎరువులు ఎక్కువగా వాడటం అలాగే వేర్లకు సరిగ్గా నీరు అందక పోవడం .నివారణకు నాటు వేసిన పొలాన్ని అప్పుడప్పుడు ఆరబెడుతు ఉండాలి అలాగే జింకు సల్ఫేట్ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని ముఖ్యంగా నాటు వేసే 15 రోజుల ముందు రైతులు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ అనే ఎరువును పొలమంతా చల్లి కలియదున్నుకోవడం వల్ల లోప లక్షణాలు రాకుండా ఉండటానికి ఆస్కారం వుంటుంది అని తెలిపారు.పొలములో అక్కడక్కడ అగ్గి తెగుళ్ళ లక్షణాలు గమనించడం జరిగింది నివారణకు ట్రిసైక్లోజోల్ 0.6 గ్రా.లేదా ప్రికాప్సిస్ట్రోబిన్ ం ట్రైసైక్లో జోల్ ( గెలీలియో సెన్స ) 2 మీ. లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు . ఈ కార్యక్రమంలో - ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ, తోర్నాల శాస్త్ర వేత్త డా.శ్రీజయ ( మృత్తికా శాస్త్రం), ఇంచార్జీ జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, కౌడిపల్లి ఏ.డి.ఏ పుణ్యవతి, కూల్చరం మండల వ్యవసాయ అధికారిని శ్వేతా కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి శ్రీకాంత్, ఆయా గ్రామ రైతులు నున్సవత్ బాబు , సర్వన్, వినోద్, పెద్దోళ్ల లక్ష్మణ్ , పరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయలకు మహాశివరాత్రి శోభ





ఆలయ చరిత్ర

మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండలం నాగుసాన్పల్లి గ్రామ శివారులోని మంజీరా నది ఏడుపాయలుగా ప్రవహిస్తున్న చోట వనదుర్గమ్మ ఆలయం నిర్మించబడింది. 1965-66 లో ఈ ఆలయం దేవాదాయ శాఖ పరిధి లోకి వెళ్ళింది. చైర్మన్ ఇద్దరు ధర్మకర్తలతో కూడిన పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహణ షురూ అయింది. తొలి చైర్మన్ గా దివంగత మాజీ మంత్రి కరణం రామచంద్రరావు సేవలు అందించారు. ప్రతి ఏడాది సుమారు 30 లక్షల పై చిలుకు మంది భక్తులు వనదుర్గమ్మ దర్శనానికి వస్తునట్లు తెలుస్తోంది. 2014 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ఏటా మహాశివారాత్రి జాతర నిర్వహణకు రూ. లక్షల లో నుండి కోటి,రెండు కోట్లు ఇప్పటి వరకు ప్రత్యేక నిధుల కేటాయింపు జరిగింది. ఆలయ సమీపం లోని ఘనపుర్ ఆనకట్ట పేరును 2022 లో వనదుర్గా ప్రాజెక్టుగా మార్చారు. నీటి నిల్వ సామర్థ్యం 0.135 టీఎంసీలు గల ఈ ప్రాజెక్ట్ ను 1899 సంవత్సరం నుండి 1905 వరకు నిర్మాణం చేపట్టారు. దట్టమైన అడవి ప్రాంతంలో ఉన్న ఈ ఆలయానికి క్రమేనా భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. హైదరాబాదు నుండి పోతంశెట్టిపల్లి శివారు మీదుగా 2.3 కిలో మీటర్లు రెండు లైన్ల సీసీ రోడ్డు,మంజీరా నది పై మూడు వంతెనలతో దూర భారం తగ్గింది. దేవస్థానానికి సుమారు 50.3 ఎకరాల భూమి ఉంది. యగాల నిర్వహణకు ఆలయం ముందు 2016 లో రూ. 42 లక్షల తో యాగశాల నిర్మించారు. 2016 నుండి ప్రతి నెల పౌర్ణమి పురస్కరించుకొని ఆరోజు సాయంత్రం పల్లకీ సేవ నిర్వహిస్తారు. లడ్డు,పులిహోర ప్రసాదం భక్తులకు అందుబాటులో ఉంటుంది.

**జాతర ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష**

మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను మంగళవారం పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.





- **మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు**
- **2 అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం**
- **ఒక హాస్పిటల్ తో పాటు 10వైద్య శిబిరాలు, 4 అంబులెన్స్ లు, 251మంది వైద్య సిబ్బంది**
- **వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ 400 బస్సులు, టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు**
- **ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు,**
- **144 త్రాగునీటి నల్లాల యూనిట్లు, 476 శౌచాలయాలు, 12 జల్లు స్నానాలు, 27 ట్యాంకర్లు సిద్ధం**
- **చెత్త సేకరణ కోసం 598 మంది పారిశుధ్య కార్మికులు 8 ట్రాక్టర్లు, 5 ఆటోలు సిద్ధం చేశారు**

**జాతర నిర్వహణకు అదనంగా రూ. రెండు కోట్లు**

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గాభవాని దేవస్థానం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనంగా మరో 2 కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చినట్లు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు. మంగళవారం మెదక్ నియోజక వర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పాల్గోన్న వివిధ సమావేశ కార్యక్రమంలో ఆయన ఒక ప్రకటనలో పేర్కోన్నారు. 26వ తేదీ నుండి జరగనున్న ఏడుపాయల దేవస్థానంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు దాదాపు 15 లక్షల మంది నుండి 20 లక్షల మంది రానున్న నేపథ్యంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కల్గకుండా ఉండేందుకు ముందు చూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి మరో 2 కోట్ల రూపాయలు అదనంగా నిధులను తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలి




**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 25 జనంసాక్షి :** రోడ్డు ప్రమాదాల కేసులను అన్ని కోణాలలో విచారించాలని అలాగే జిల్లా లో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారము జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత ఎస్సై పారదర్శకంగా విచారణ చేపట్టి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ట్రెస్పాస్ అనుమతీ లేకుండా ఇతరులు భూమి లేదా ప్లాట్స్‌లలో, ఇండ్లలోకి వెళ్లి కబ్జా చేయడం కేసులలో శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. జిల్లా లో నమోదు అవుతున్న రోడ్డు ప్రమాదాల కేసులలో అన్ని కోణలలో విచారణ చేపట్టి అది నిజంగానే ప్రమాదమా లేక మరెదైన కుట్ర ఉన్నదా వంటి అంశాల పై లోతుగా విచారణ చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చెయ్యడం, హాట్ స్పాట్స్ గుర్తించి అవసరమైన చోట బారికెడ్స్, లైటింగ్, స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్ వంటివీ ఆర్ అండ్ బి వాళ్ళతో ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులలో త్వరగా విచారణ చేపట్టి 60 రోజుల్లో కోర్టులలో చార్జీ షీట్ చెయ్యాలని సూచించారు. బుధవారము శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలంపూర్ తో పాటు అవసరమైన దేవాలయాల దగ్గర బి /బి ను పకడ్బందీ గా ఏర్పాటు చేసుకోవాలని, రాబోయే లోక్ అదాలత్ లో రాజీకి అవకాశం ఉన్నా కేసులను సమీక్షించాలని ఆదేశించారు. సమీక్ష అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ కేసులో ఒకరు మృతి చెందగా ప్రమాదానికి కారణమైన వాహనం ను గుర్తించి చేధించడం లో ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ రామకృష్ణ ను జిల్లా ఎస్పీ క్యాష్ రివార్డ్ తో అభినందించారు. ఈ సమావేశంలో డి .ఎస్పి వై. మోగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, గద్వాల ,ఆలంపూర్, శాంతి నగర్ సీఐ లు టి.శ్రీను, రవి బాబు, టాటా బాబు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, డీసీ అర్బి ఎస్సై రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)** : ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారు లను ఆదేశించారు. మంగ ళవారం జిల్లా కలెక్టరేట్ వీడి యో కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మ్మ ఇండ్లు త్రాగునీరు ఎన్ఆర్ఈజీఎస్ పనులపై అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శివ రాత్రి పండుగ తర్వాత ఇంది రమ్మ ఇండ్ల పనుల గ్రౌండ్ పూర్తి చేయాలని ఆదేశిం చారు. అర్హత ఉన్న వారిని జాబితాలో చేర్చాలన్నారు. పరిశీలన పూర్తి అయ్యాక ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తారని తప్పులు లేకుండా జాబితా సిద్ధం చేయాలన్నారు. ఇంది రమ్మ ఇండ్ల బేస్మెంట్ లెవెల్ మార్చి10 లోపు పూర్తి చేయాలన్నారు. త్రాగునీరు గురించి మాట్లాడుతూ జిల్లా లో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మోటార్లు అందుబాటులోఉంచుకోవాలని మరమ్మత్తులు ఉంటే చేయించాలన్నారు. వేసవి దృశ్య ప్రణాళిక బద్ధంగా ముం దుకు సాగాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో ట్యాం కర్లను మరమ్మత్తులు చేయిం చుకోవాలన్నారు. ప్రైవేట్ బోర్వెల్స్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూడాల న్నారు. కొత్త మోటర్లు అవస రమైతే ప్రతిపాదనలు పంపా లని ఆదేశించారు. త్రాగునీరు ఉదయం 6 గంటలకల్లా గ్రామాలకు సరఫరా అయ్యే లా చర్యలు తీసుకోవా లన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ గురించి మాట్లాడుతూ గ్రామా లలో కూలీలకు ఉపాధి కల్పిం చేలా అవగాహన కల్పించాల న్నారు. పనులు జరిగే చోట త్రాగునీటి వసతి కల్పించాల ని,పంచాయితీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తెలి పారు. వేసవి దృష్ట్యా ఉదయ మే ఉపాధి పనులు ప్రారంభిం చాలని తెలిపారు. సరైన యాక్షన్ ప్లాన్ తో ఉపాధి హామీ పనులు చేయాల న్నారు. నర్సరీ అవెన్యూ ప్లాంటేషన్ చేసేందుకు ఇప్ప టినుండి చర్యలు తీసుకోవా లన్నారు. రోడ్డ్ వైపు చెట్లు నాటేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, జడ్పీ సీఈవో, డి. ఆర్. డి. ఓ.డి. పి.ఓ.ఎంపీడీవో ఎంపీవో లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల, కళాశాలలకు 26,27న సెలవు

**ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరి**



సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 25( జనం సాక్షి ) : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే పాఠశాలలు, కళాశాలలకు ఈనెల 26, 27న సెలవు ప్రకటించినట్లు ఎన్నికల అధికారిని, కలెక్టర్ క్రాంతి వల్లూరి తెలిపారు. ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 26, 27 తేదీలలో సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కు ముందు రోజు 26వ తేదీన పోలింగ్ ఏర్పాట్ల కోసం సెలవు ప్రకటించగా, 27న ఎన్నికల నిర్వహణ కోసం సెలవు ప్రకటించినట్లు తెలిపారు.

## వైభవంగా స్వామి వారి శేష వాహన సేవ





**ఝరాసంగం, ఫిబ్రవరి25(జనం సాక్షి):** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం స్వామి వారి శేష వాహన సేవ వైభవంగా చేపట్టారు. మొదట ఆలయంలోని స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఉత్సహా విగ్రహాలను పల్లకీలో ప్రతిష్టించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, నృత్యాలతో గ్రామ పురః వీధుల గుండా స్వామి వారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రామోహన్ రెడ్డి, ఆలయ ఈవో శివరుద్రప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు రావు పాటిల్, సిఐ హనుమంతు, ఎస్ఐ నరేష్, నాయకులు శేఖర్ పాటిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తన భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారంటూ ఆందోళన



**చేర్యాల, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)** : తన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని చేర్యాల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి అన్నారు. ఆందోళన ఎన్నడూ లేని విధంగా చేర్యాల ప్రాంతంలో భూ తగాదాలకు అధికార పార్టీ ఓ నేత తెరలేపుతున్నాడని రాజీవ్ రెడ్డి ఆరోపించారు. తన తాత నుండి తనకు సంక్రమించాల్సిన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని బీఆర్ఎస్, సీపీఎం నాయకుల మద్దతుతో మంగళవారం స్థానిక చేర్యాల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మరాజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. తమ తాత మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి ఆకునూరు గ్రామంలో 1979 సంవత్సరంలో కొనుగోలు చేసిన భూమిని తమ తాత రాజారెడ్డి రాసిన విలునామా ప్రకారం తమ వాటకు రావలసిన భూమి 8 ఎకరాల 34 గుంటలు తమ బాబాయ్ నిమ్మ ప్రభాకర్ రెడ్డి పేరుతో పట్టగల భూమి 17 ఎకరాల 29 గుంటల భూమిలో తనకు రావలసిన సగం భూమిని అనగా 8 ఎకరాల 34 గుంటల భూమిని తనకు కాకుండా మొత్తం భూమిని బాబాయి తన మామ మోహన్ రెడ్డి పేర రిజిస్ట్రేషన్ చేశాడని ఈ విషయంలో నియోజకవర్గ అధికార పార్టీ నేత హస్తం ఉందని అన్నారు. కోర్టులో కేసు ఉండగా అట్టి భూమి మా తండ్రి రాజారెడ్డి కొనుగోలు చేసారని ప్రభాకర్ రెడ్డి కోర్టులో అడ్మిట్ అయినటువంటి భూమిని అధికారులపై ఒత్తిడి తెచ్చి రిజిస్ట్రేషన్ చేయించారని ఇలాంటి సంస్కృతి చేర్యాలలో ఎన్నడూ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ తాత రాసిన వీలునామా, కుటుంబ సభ్యుల సంతకాలతో అన్ని కాగితాలు ఉన్నప్పటికీ కేవలం తన పేరున పట్టా ఉందని తమకు అన్యాయం చేసి అమ్మాడని ఇలాంటి అన్యాయానికి మద్దతు పలకడం సరికాదని అన్నారు. ఈ విషయమై ఉన్న కాగితాలన్నింటిని తహసిల్దార్ కు చూపగా తమకు కోర్టు నుండి ఎలాంటి డైరెక్షన్ లేదని కాగితాల ప్రకారం సగం భూమి రావాల్సి ఉన్నా తాము రిజిస్ట్రేషన్ ఆపలేమని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, మాజీ వైస్ ఎంపీపి నవీన్ రెడ్డి, ముస్త్యాల బాల నర్సయ్య, ముస్త్యాల నాగేశ్వరరావు, అందె బీరయ్య, కొంగరి వెంకట్ మవో, మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్, పచ్చిమడ్ల సిద్ధులు గౌడ్, బండకింది అరుణ్ గౌడ్, శివగారి అంజయ్య, అవుశర్ల కిషోర్, ముస్త్యాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రచారం ముగిసింది.. గెలుపే మిగిలింది

## ప్రచారంలో క్రమక్రమంగా గ్రాఫ్ పెంచుకున్న మల్క కొమరయ్య



**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. గత కొన్ని రోజులుగా ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఓటర్ల వద్దకు వెళ్లి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో గతానికంటే భిన్నంగా స్పందించిన ఓటర్లు తమ సమస్యలను గుర్తెరిగి, నమ్మకం కుదిరిన వారికి మద్దతు పలికేందుకు సిద్ధమయ్యారు. రేపు బ్యాలెట్ బాక్స్ లో వారి నిర్ణయం నిక్షిప్తం కానుండగా.. గడిచిన రోజులను గమనిస్తే ఓ సామాన్యుడి గెలుపు నల్లేరు మీద నడకేనన్నట్టు తెలుస్తోంది. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని వ్యక్తిపై అబాండాలు మోపేందుకు ప్రత్యర్థులు వేసిన ఎత్తులను చిత్తు చేస్తూ.. అందరి చూపు తనవైపు తిప్పుకున్నాడు. ఒక్క అవకాశం ఇచ్చి చూడండి మీ సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సవినయంగా విన్నవించిన ఆ సామాన్యుడే మల్క కొమరయ్య..!**

- సామాన్యుడివైపు తిరిగి చూసేలా ఆకర్షించిన అభ్యర్థి
- మాటలతో కాదు నాకు చేతలే ముఖ్యమని చాటిచెప్పాడు
- సమస్యలపైనే ఫోకస్ పెట్టడంతో భారీగా లభించిన మద్దతు




**కరీంనగర్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)** :కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య విజయానికి సానుకూల పవనాలు వీస్తున్నాయి. ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలోనూ విషయం స్పష్టమైంది. నింగిలోకి వెళ్లే రాకెట్ నిప్పులు చిమ్ముతూ మొదలైనట్టు.. ప్రశాంతంగా ప్రారంభించిన ప్రచార పర్వాన్ని రోజురోజుకూ పదునెక్కించారు. ప్రత్యర్థులకు ముచ్చమటలు పట్టించారు. చిరు మంద హాసంతో తనదైన శైలిలో ఓటర్లను కలిసిన ఆయన.. తన బలగాన్ని పరిపూర్ణంగా ఉపయోగించుకోగలిగారు. అన్ని జిల్లాల్లో తన మార్కును చూపించారు. ఈ క్రమంలో కార్పొరేట్ వ్యక్తిగా ముద్ర వేసేందుకు అగ్రకులాల ప్రత్యర్థులు ప్రయత్నించిన వాటిని అంతే సమర్థంగా తిప్పికొట్టారు. తనకు మాట్లాడరాదని మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు ఎత్తులు వేసినా వాటిని సానుకూలంగా స్వీకరించారు. మాటలతో కాదు.. చేతులతోనే తనకు పని అంటూ నొక్కిచెప్పారు. అందుకే ఏ జిల్లాకు వెళ్లినా, ఏ ప్రాంతానికి వెళ్లిన ఆయనకు అనూహ్యస్పందన లభించింది. ఆత్మీయ పలకరింపులు ఎదురయ్యాయి.



**అన్నివైపులా పెరిగిన మద్దతు**

బీసీ బిడ్డగా ఎమ్మెల్సీ బరిలోకి దిగిన కొమరయ్యకు ముందునుంచి సానుకూల మద్దతు లభించింది. తెలంగాణ వ్యాప్తంగా బీసీవాదం బలంగా వినిపిస్తుండడం కూడా ఆయనకు తోడ్పడింది. పలు బీసీ సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు రోజురోజుకు ఆయనకు మద్దతు ప్రకటించాయి. బిజెపి పార్టీ అనుబంధ సంఘాలు కూడా ఆయనకు సపోర్ట్ చేశాయి. ఈ నేపథ్యంలో ఆయన వెళ్లిన ప్రతిచోట ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి అప్పుడు స్పందన లభించింది. ప్రచారంలో సరికొత్త ప్రణాళికలు, సమస్యలపై సంపూర్ణ అవగాహనతో వెళ్లడంలో కొమరయ్య సఫలీకృతులయ్యారు. వేలాదిమంది కార్యకర్తలు కూడా ప్రచారంలో దూసుకెళ్లారు. అందుకే కొద్ది రోజుల వ్యవధిలోనే కమరయ్య అందరి దృష్టిని ఆకర్షించడంలో విజయవంతమయ్యారని విశ్లేషకులు భావిస్తున్నారు.